# పాపం కనకేశ్వర్రావు

యస్. భక్తవత్సలం

ఆఫీసునుంచి ఇంటికెళ్తూ టాంక్‌బండ్ పైన నిలిచివున్న ఆ అందగత్తెను కనకేశ్వ్రరావు చూసినప్పుడు టైం ఆరు దాటింది. పంజాబీ డ్రెస్సులో ఛార్మింగ్‌గా కనిపిస్తున్న ఆమె ఒంటరిగా వుంది. పార్కింగ్ ప్లేసులో తన స్కూటరును ఆపి రోడ్డు దాటి ఆమె నిలుచున్న చోటుకు వస్తూ ఆమెను మరింత పరిశీలనగా చూసాడు కనకేశ్వర్రావు. రెయిలింగ్‌పై మోచేతులుంచుకుని వంగి ప్రకృతి సౌందర్యాన్నేమో తిలకించి ఆనందిస్తున్నట్లుందామె. టాంకుమీదుగా వీచే గాలికి ఆమె చున్నీ రెపరెపలాడుతుండడమే కాకుండా నుదుటి పక్కల ముంగురులు ఎగిరెగిరి పడుతూ తనను రారమ్మని గుంజుతున్నట్లనిపించింది. ఆమె తెల్లగా పొడుగ్గా వుంది. మరీ సన్నగా లేదు. ఆమె ఒంటరిగానే వుందా లేక ఆమె తాలూకు వాళ్ళు ఆ చుట్టుప్రక్కల ఎవరైనా వున్నారా? అని పరిసరాలను జాగ్రత్తగా గమనిస్తూనే ఆమెను సమీపించాడు. సందేహం లేదు. ఆమె ఒంటరిగానే వుందని తేల్చుకున్నాక ఆమె పక్కకు చేరి–

''ఇది మీ కర్చీఫా? కింద పడి వుంది'' అని తన చేతిలోని లేడీస్ హాండ్ కర్చీఫ్‌ను ఆమెకు చూపించాడు.

ఆ మాటలకామె తల తిప్పి అతనివంక కొన్ని క్షణాలు చూసింది. ఆపైన నవ్వి–

''అవును నాదే'' అని అతని చేతిలోని కర్చీఫ్‌ను అందుకుంది.

అంటే పచ్చజండా? అనుకున్నాడు కనకేశ్వర్రావు.

బాడీ లాంగ్వేజ్‌పైన అతడు చదివిన ఒకటి రెండు పుస్తకాలు, తన సొంత తెలివితేటలు ఉపయోగించి ఒంటరిగావున్న ఆడవాళ్ళను పలకరించి పరిచయం చేసుకోవడానికి కొన్ని టెక్నిక్కులు డెవలప్ చేసాడు కనకేశ్వర్రావు.

అందులో ఈ కర్చీఫ్ టెక్నిక్కు ఒకటి.

ఎప్పుడు, ఎక్కడ, ఎలాంటి అవకాశం తక్కున ఎదురవుతుందో తెలియదుకనుక ఎందుకైనా మంచిదని ఒక లేడీస్ చేతి రుమాలును సదా రెడీగా వుంచుకుంటాడు కనకేశ్వర్రావు.

అవతలి స్త్రీ సీరియస్‌గా చూసి ''కాదు'' అంటే ఎర్ర జెండాయేనని, లాభంలేదని, చిరునవ్వుతో 'నాది కాదు' అంటే న్యూట్రల్ కేసనీ, తెల్లజెండా చూపినట్లుగా భావించి ప్రొసీడయిపోతే లాభం వుండవచ్చు, వుండకపోవచ్చునని, చిరునవ్వుతో 'అవును నాదే' అని ఆ కర్చీఫ్ తీసేసుకుంటే మాత్రం అది గ్రీన్ సిగ్నల్ కేసనీ, ప్రొసీడయితే చాలావరకూ ఫలితం వుంటుందని కొంత రీసెర్చ్, మరికొంత ఆలోచన వెచ్చించి ఆ టెక్నిక్కులో అతను నిగ్గుతేల్చుకున్న థియరీ.

ఇక్కడ, ఇప్పుడు అతని మనోనేత్రానికి పచ్చజండా కనిపించగానే హుషారు, ఆనందం పట్టలేక తనూ రైలింగుపై మోచేతులుంచి వంగి నిలబడి–

''ప్రకృతి ఈ సమయంలో ఎంత అందంగా వుందో కదూ! చూస్తుంటే తనివి తీరదు'' అన్నాడు.

జవాబుగా ఆమె చిరునవ్వు చిందించింది.

''ఒంటరిగా ఈ అందాన్ని, ఆనందాన్ని ఆస్వాదిస్తున్న మిమ్మల్ని పానకంలో పుడకలాగ నేను వచ్చి డిస్టర్బ్ చేశానేమో!''

''ఫర్వాలేదు.''

''ఈ ప్రకృతి సౌందర్యంలో ఒక భాగంలా కనిపిస్తున్న మిమ్మల్ని అభినందించకుండా, పలకరించకుండా వుండిపోవడం సౌందర్యారాధకుడికి కష్టమయిన పనే.''

''థాంక్స్. మీకు కవిత్వం వచ్చేస్తున్నట్లుంది. మీరు నన్ను మరీ ఆకాశానికి ఎత్తేయకుండా అటు కాసేపు కూర్చుంటే మేలేమో!''

''నేనూ అదే చెప్పాలనుకుంటున్నా...''

''ఇంతలో నేనే చెప్పేశాను చూసారా! ... ట్రాఫిక్కులో రోడ్డు జాగ్రత్తగా క్రాస్ చేసి...''

రోడ్డుకటువైపున్న శ్రీనాథ కవి ... విగ్రహం సమీపంలో పచ్చని పచ్చిక పైన ...న్నారు ఇద్దరూ.

సన్నగా తీర్చిదిద్దిన ఐబ్రోస్, బ్యూటీపార్లర్‌లో ...యల్ చేయించుకుని పెదవులను రంగుతో అ...రించుకున్న ఆమె వయసు ఎంతుండవచ్చన్నది ...కేశ్వర్రావుకి అంతు చిక్కకుండా వుంది. ... పంజాబీ డ్రెస్‌లో పూర్తిగా బహిర్గతమైన ... చేతులు కూడా ఎర్రగా, నున్నగా, గుండ్రంగా ... ఆమె వయసు విషయంలో ఎటువంటి సూ... అందివ్వడంలేదు. ముప్ఫయి పైనే అని తెలుస్తున్నది. ఎట్టి పరిస్థితుల్లోనూ ముప్ఫయ్యయిదు మించి ఉండదని తేల్చుకున్నాడు. నిజానికి ఇంత ఆల్ట్రామోడర్న్‌గా కనిపించే లేడీతో అతనింతవరకూ పరిచయం చేసుకుని మాట్లాడి ఎరుగడు.

ఈమెను సినిమాకు రమ్మంటే వస్తుందా? అనుకున్నాడు. ఆ రోజు నెల మొదటి తారీకు. జీతం అందుకున్నాడు. ఖర్చు విషయంలో డబ్బు తక్కువ అవుతుందన్న భయం ప్రస్తుతానికి లేదు. కనకేశ్వర్రావు ఆఫీసరు కాదుగానీ ఒక సెక్షన్‌కు హెడ్డు. అతని సెక్షన్‌లో పనిచేసే గురునాధమనే క్లర్కు బ్రహ్మచారి. దోమల్‌గూడలో గది అద్దెకు తీసుకుని ఒక్కడే ఉంటాడు. చానాళ్ళ క్రిందట ఇటువంటి ఒకానొక సందర్భంలో ఒక ఒంటరి స్త్రీని పరిచయం చేసుకుని వేరే అనువైన చోటేది లేనందున ఆ గురునాదం గదికి తీసుకెళ్లాడు కనకేశ్వర్రావు. సందర్భం గ్రహించిన గురునాధం గురుభావంతో తన గదిని సెక్షన్ హెడ్డు కనకేశ్వర్రావుకు వదిలి ఒక గంటసేపు వ్యాహ్యాళిపై విహరించి వచ్చాడు. అయితే ఆపైన గురునాధం ఆఫీసుకు ఆలస్యంగా రావడం, ముందే వెళ్లిపోవడం, సెలవు చీటీ ఇవ్వకనే మొత్తం రోజంతా ఆఫీసు ఎగ్గొట్టడం లాంటి పలు రాయితీలు ఆ రోజునుండి ఈ రోజు దాకా కనకేశ్వర్రావు నుండి గుంజుతూనే వున్నాడు.

''మీరు టాంక్‌బండ్‌పైకి ఎక్కువగా వస్తుంటారా?'' పచ్చికపైన తనకెదురుగా కూర్చున్న ఆ...నడిగాడు కనకేశ్వర్రావు.

''ప్రతి శనివారం ఈ టైముకి తప్పక ...టాను.''

''నేను సెక్రటేరియెట్‌లో ఆఫీసర్ని. నా పే... వి.కె. రావు. మీ పేరు తెలుసుకోవచ్చా?''

''మాధురి.''

'ఆహా! మాధురీదీక్షిత్‌లా వున్న ఈమెకు ... అతికే మధురమైన పేరే' అనుకున్నాడు కనకేశ్వర్రావు.

''మీరు సినిమాలు అవీ చూస్తుంటారా?''

''ఎక్కువగా టీవీలోనే చూస్తుంటాను. ...

హాలుకు వెళ్లడం చాలా అరుదు. చివరగా ఎప్పుడు వెళ్ళాను?...ఆ...చాలారోజుల క్రిందట బేసిక్ ఇన్‌స్టింక్ట్ ఇంగ్లీష్ పిక్చర్ చూసాను. అందరూ తెగ మెచ్చుకుంటుంటే ఆ సినిమా అయిదోసారో, ఆరోసారో రిలీజయినప్పుడు వెళ్లాను.''

''ఆ సినిమా నేనూ చూసాను.''

''అంతగా మెచ్చుకోవడానికేముంది? అందులో షారన్ స్టోన్ నగ్నశరీరం, మైకేల్ డగ్లస్‌తో ప్రేమ సన్నివేశాలు తప్ప.'' ఆ సినిమాని ఆడవాళ్ళు చూడడమే బహు అరుదు. ఆ పిక్చర్ చూసినట్లు చెప్పడమేకాక అందులోని హాట్ సీన్స్ గుర్చి కూడా మాట్లాడుతోందంటే తను మరొక అడుగు ముందుకు వేయవచ్చునన్న ధైర్యం చిక్కింది కనకేశ్వరరావుకి.

గురునాథం గదిని గురించి పరోక్షంగా కదిపి చూద్దాం అని కనకేశ్వర్రావు అనుకుంటుండగానే-

''ఇక్కడ కూర్చుంటే ఈ ఘుమ ఘుమ వంటకాల వాసనలు తట్టుకోలేం. మహా టెంప్టింగ్‌గా వుంటుంది ఈ నాన్‌వెజ్ స్మెల్స్'' అందామె.

''టెంప్టింగేముంది? కావాలంటే తెస్తాను. కూర్చుని తింటే సరి'' అని కనకేశ్వర్రావు లేచి వెళ్లబోతూ ''ఈరోజు శనివారం. నాన్‌వెజ్ తినడానికి మీకు శనివారం పట్టింపు లేదుగదా?'' అన్నాడు.

''నాకు అలాంటిదేం లేదు. ఏ వారమయినా తినేయడమే.''

కనకేశ్వర్రావు శనివారాలు నాన్ వెజ్ తినడు. కానీ ఇలాంటి సందర్భంలో ఆ పట్టింపులు పెట్టుక్కూర్చుంటే పని జరగదుకదా! ఇద్దరికీ రెండు ప్లేట్ల జింజర్ ఫ్రైడ్ చికెన్ తెచ్చాడు కనకేశ్వర్రావు.

చికెన్ తినడం ముగింపుకొచ్చిన దశలో-

''చికెన్ ఎప్పుడూ తినేదే. ఇటువంటి చోట కొత్త అయిటమ్స్ తింటే బావుంటుంది'' అంది మాధురి.

''ఇక్కడ ఫిష్ ఫ్రై చాలా బాగుంటుంది'' అన్నాడు కనకేశ్వర్రావు.

''మీకు ఫిష్ ఫ్రై ఇష్టమేనా?'' అంది మాధురి.

''చాలా ఇష్టం.''

''నాకు ఫ్రైడ్ ప్రాన్స్ చాలా ఇష్టం. ఒక పని చేద్దాం. మీ కోసం నేను ఫిష్ ఫ్రై తింటాను. నాకోసం మీరు ఫ్రైడ్ ప్రాన్స్ తినాలి.''

'బాప్‌రే' అని మనసులో అనుకుని ''తెస్తాను వుండండి'' అని వెళ్లాడు కనకేశ్వర్రావు.

డబ్బిచ్చి టోకన్లు తీసుకుని రెండు ప్లేట్లు ఫిష్ ఫ్రై, రెండు ప్లేట్లు ప్రాన్స్ తీసుకున్నాడు. చికెన్‌తో కలిపి మొత్తం రెండువందల నలభై రూపాయలయ్యింది.



పేపర్ ప్లేట్లన్నీ ఖాళీచేసి అవతల పారేశాక-

''చాలా మంచి ట్రీట్'' అంది మాధురి.

అని అంతటితో ఊరుకోలేదు.

''చివర ఐస్‌క్రీం తీసుకోకపోతే ఈ మసాలా రుచి, వాసనలు పోవు. అట్లాగే వుండిపోతాయి'' అంది పక్కనే వున్న ఐస్‌క్రీం పార్లర్‌వైపుచూస్తూ.

''తెస్తానుండండి'' అన్నాడు నీరసంగా కనకేశ్వర్రావు.

''నో...నో ప్రతిసారీ మీరు వెళ్లి తేవడం బాగాలేదు. పదండి ఇద్దరం వెళ్లి పార్లర్లోనే తీసుకుందాం'' అని ఆమె కూడా లేచింది. పార్లర్ ముందు ఆరుబయట వున్న టేబుల్ వద్ద కుర్చీలో కూర్చుంది మాధురి.

పార్లర్లోకి వెళ్తూ ''ఏ ఐస్‌క్రీమ్‌లు తీసుకుంటారు మీరు?'' అన్నాడు కనకేశ్వరరావు తిరిగి రెండు మూడు రకాలు తెప్పిస్తుందేమోనన్న భయంతో ముందే జాగ్రత్త పడుతూ.

''బటర్ స్కాచ్.''

''సరే.''

''అది లేకుంటే కసాటా తెండి.''

రెండు బటర్ స్కాచ్‌లు తెచ్చి టేబుల్‌పైన వుంచాడు కనకేశ్వర్రావు.

## హీరోయిన్ల గ్లామర్ ముచ్చట్లు



బాహ్య సౌందర్యం కంటే ఆత్మ సౌందర్యం ముఖ్యం అంటారు చాలా మంది. ఈ పాయింట్‌పై ఎవరేమంటున్నారో చూడండి.

**సిమ్రాన్:** నా గ్లామర్‌ని మెచ్చుకోనివాళ్ళు చాలా రేర్. నా గ్లామర్ చాలా డీసెంట్‌గా ఉంటుంది. అసభ్యంగా కనిపించదు. అదే నా అదృష్టం.

**సాక్షి శివానంద్:** నాలో అందం, ఆకర్షణ ఎక్కడ ఉందో నాకే తెలియదు. కాస్ట్యూమ్స్ విషయంలో నేను జాగ్రత్తగా ఉంటాను. సినిమా అనేది గ్లామర్ ప్రపంచం కాబట్టి, వేసే పాత్రకు అనువైన, అందమైన దుస్తులను ఎన్నుకుంటాను. చేసేది గ్లామర్ పాత్రైనా దానిలో కూడా పెర్‌ఫార్మెన్స్ మిళితమై ఉంటుంది.

**ఊర్మిళ:** సినీప్రపంచంలో గ్లామర్‌కి విలువ ఎక్కువే. కానీ దాని ఆయుష్షు తక్కువ. కొంత కాలం చూసిన తర్వాత ప్రేక్షకులకు కొత్తదనం ఉండదు. అంతకన్నా అందమైన శరీరం ఉన్న అమ్మాయిలు రాగానే ఆ గ్లామర్ మరుగున పడిపోతుంది. గ్లామర్, టాలెంట్‌కి పెద్ద తేడా లేదు. గ్లామర్ చూపి ప్రేక్షకులను ఆకర్షిస్తూ అప్పుడు నా టాలెంట్‌ని వారు గుర్తించేలా చేయాలనే ప్రయత్నంలో ఉన్నాను.

**రమ్యకృష్ణ:** గ్లామర్‌కి జీవితకాలం తక్కువ. దాదాపు 10 సంవత్సరాలకిపైగానే నన్ను గ్లామర్ పాత్రల్లో ప్రేక్షకులు చూసారంటే చాలా సంతోషంగా ఉంది.

\- నేస్తం

''బటర్‌స్కాచే దొరికిందే. చాలా బాగుంటుంది. ఇంకో మూడు తెండి... ప్లీజ్.''

'ఏమిటి! నాకొక్కటిచాలు. ఈ మనిషి నాలుగు ఐస్‌క్రీంలు లాగిస్తుందా?' అనుకుంటూ వెళ్ళి మరో మూడు బటర్‌స్కాచ్‌లు తీసుకున్నాడు కనకేశ్వర్రావు. మొత్తం అయిదు ఐస్‌క్రీంల బిల్లు రెండువందల యింది.

కనకేశ్వర్రావు మూడు ఐస్‌క్రీంలతో తిరిగొచ్చే సమయానికి దాదాపు నలభై సంవత్సరాల వయసున్న ఒక బట్టతల వ్యక్తి మాధురికొకవైపున, మరోవైపున పది, పన్నెండేళ్ల వయసు కుర్రవాళ్ళు ఇద్దరు కూర్చుని వున్నారు. ఇద్దరు కుర్రకుంకలు అప్పటికే అక్కడున్న రెండు ఐస్‌క్రీంలు చెరొకటి లాగించేస్తున్నారు.

కనకేశ్వర్రావు తెచ్చిన ఐస్‌క్రీంలలో రెండింటిని అందుకుని వాటిలో ఒకటి తన పక్కనున్న బట్టతల వ్యక్తికిస్తూ–

''ఈయన మావారు. ఈ ఇద్దరు మా పిల్లలు'' అని తనతోవున్న వారిని పరిచయం కనకేశ్వర్రావుకి పరిచయం చేసింది మాధురి.

''నమస్తే'' అని ఉసూరుమంటూ కుర్చీలో కూలబడిన కనకేశ్వర్రావుతో–

''అటుప్రక్కనున్న స్విమ్మింగ్ క్లబ్‌లో వీళ్ళు మెంబర్స్. ప్రతి శని, ఆదివారాలు సాయంత్రం వీళ్ళు ఇక్కడికి స్విమ్మింగ్‌కు వస్తారు. నేను శనివారం మాత్రమే వీళ్లతో కలసి వస్తాను. నాకు స్విమ్మింగ్‌లో ఇంటరెస్టులేదు. వీళ్ళు తిరిగొచ్చే సమయానికి ఈ ఐస్‌క్రీం పార్లర్ దగ్గర కాచుకుని వుంటాను'' అని వివరించింది మాధురి.

చాలా నీరసంగా కనిపిస్తున్న కనకేశ్వర్రావుతో ''మీరు ఐస్‌క్రీం తీసుకోలేదు. కరిగిపోతుందేమో!'' అని గుర్తుచేసింది కనకేశ్వర్రావుకు మాధురి.

మాధురి భర్తకి పాక్షికంగా బట్టతల వున్నప్పటికీ అతని బలమైన ఛాతీ బిగుతుగావున్న టీ షర్టులోంచి పొడుచుకొని వచ్చి కనిపిస్తోంది. టీషర్టు పొట్టి స్లీవ్స్ నుండి కండలు తిరిగిన అతని చేతులు బయట కొచ్చి కనిపిస్తున్నాయి.

కనకేశ్వర్రావు ఐస్‌క్రీం తినడం ప్రారంభించాడు. అంత చేదుగా, వెగటు అనిపించే ఐస్‌క్రీం అతడంతకుముందు ఎక్కడా, ఎప్పుడూ తిని వుండలేదు. ఎలాగో ఐస్‌క్రీం తినడం పూర్తయిందనిపించిన కనకేశ్వర్రావుతో–

''రండి మిస్టర్ రావ్!'' అని కనకేశ్వర్రావును కూడా తోడు తీసుకుని తన పరివారంతో కదిలింది మాధురి.

కనకేశ్వర్రావుస్కూటరుకు కొంత దూరంలో పార్క్ చేసివున్న కార్లోకి ఆమె, పిల్లలు ఎక్కి కూర్చున్నారు. ఆమె భర్త డ్రైవింగ్ సీట్లోకి వెళ్ళబోతుండగా–

''చిన్న శ్రమ ఇస్తున్నాను రావుగారూ. కారు బ్యాటరీ డౌనయింది. బ్యాటరీ మార్చడానికిగ్గానీ, రీచార్జీ చేయడానిగ్గానీ తీరుబాటు కావడం లేదంటారాయన. మీరు కొద్దిగా చేయివేస్తే ఇట్టే స్టార్టయిపోతుంది ప్లీజ్...'' అని పురమాయించింది మాధురి.

కారు వెనుక చేరి వొంగి రెండు చేతులూ కారు డిక్కీపైన వుంచి తన కోపాన్నంతా ఆ చేతుల్లోకి తెప్పించి గట్టిగా తోశాడు కనకేశ్వర్రావు.

'కొత్తగా, తళతళ మెరిసిపోతోంది కారు. దీని బ్యాటరీకి ఏం రోగమొచ్చిందో?' అని కనకేశ్వర్రావు తిట్టుకుంటూ వుండగా క్షణాల్లో కారు స్టార్టయింది.

భర్త పక్కన కార్లో కూర్చున్న మాధురి తల, చెయ్యి బయటపెట్టి కనకేశ్వర్రావును రమ్మన్నట్లు చూసింది.

ఆమెపక్కకు వచ్చి నిలబడిన కనకేశ్వర్రావుతో–

''మంచి కంపెనీ ఇచ్చారు రావుగారూ. వచ్చే శనివారం నేనక్కడే వుంటాను. తప్పక కలుసుకోండి అన్నయ్యగారూ'' అంది చేయి వూపుతూ మాధురి.

కారు వెళ్లిపోయాక చేష్టలుడిగి అక్కడే వుండిపోయిన కనకేశ్వర్రావుకు ఎండిపోయిన గొంతును తడుపుకునే అవకాశం వెంటనే దొరకలేదు.

''ఛీ... ఛీ... మాధురీదీక్షితా, మామిడికాయ తొక్కా! ఛీ... ఛీ... పనికిమాలిన సంత. ఒంటరిగా వున్నట్లు ఏమి పోజులు? ఏమి వగలు? బట్టతల భర్తొకడు. ఇద్దరు పిల్లలు. ఇంకా నయం ఐస్‌క్రీం తినేటప్పుడొచ్చారు. చికెన్ తినేటప్పుడు రాలేదు వెధవలు'' అని తిట్టుకుంటున్న కనకేశ్వర్రావుకు పోయిన లేడీస్ హ్యాండ్ కర్చీఫ్ వెల అయిదు రూపాయలతో కలిపి మొత్తం నాలుగువందల నలభై అయిదు చిలుము వదిలినట్లు లెక్క తేలింది కళ్ళ ముందు.

మళ్లీ వచ్చే శనివారం కలుసుకోవాలట! ఇకపై శనివారాలు రూటు మార్చాలి అని నిర్ణయించుకున్నాడు కనకేశ్వర్రావు.

• • •

కారు డ్రైవ్ చేస్తున్న బట్టతలాయన భార్యతో ''ఎవరతను సరూ?'' అన్నాడు.

''ఎవడో రోమియోగాడు. ఒంటరిగా వున్నానని మాటలు కలుపుతూ వచ్చాడు.''

''అది సరే. మన కారుకు బ్యాటరీ డౌనవడమేమిటి?''

''మరొకసారి ఒంటరి ఆడవాళ్ళ జోలికి పోకుండా ఆ బకరాగాడితో చివర ముక్తాయింపుగా కారు తోయించాను'' అందామె తాపీగా.

★

